

# బాల వికాసం

- గిరిధర్ ఆళ్వార్

Copyright © 2019, Giridhar Alwar
All rights reserved.

No part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopy, recording or any information storage and retrieval system now known or to be invented, without permission in writing from the publisher, except by a reviewer who wishes to quote brief passages in connection with a review written for inclusion in a magazine, newspaper or broadcast.

Published in India by Prowess Publishing,
YRK Towers, Thadikara Swamy Koil St, Alandur,
Chennai, Tamil Nadu 600016

eISBN: 978-81-944495-6-0

Library of Congress Cataloging in Publication

నా తల్లిదండ్రులు

శ్రీమతి ఆళ్వార్ వెంకట రత్నమ్మ

శ్రీ ఆళ్వార్ చెంచు రామయ్యలకు,

నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ తోడు నిలబడ్డ

నా స్నేహితులకు

మరియు

నేను ఒక వ్యక్తిగా

ఈ సమాజంలో నిలబడడానికి

కారణమైన వారిలో ప్రముఖులు

నా గురుదేవులు

శ్రీ సింగంపల్లి సత్యనారాయణ గారికి,

నా

ఈ కవితా గుచ్ఛము

అంకితం.

# ముందు మాట

అనుభవంలోంచి భావం వస్తుంది. భావం, భాష కలిస్తే మాట వస్తుంది. మాటలను లయాత్మకంగా సుందరంగా పేర్చి కూర్చితే రచనౌతుంది. రచయిత గొప్ప సాహిత్యకారుడో, పండితుడో కానక్కర్లేదు. మనో స్పందనకు రసాన్ని జోడిస్తే చాలు అమోఘమైన రచన ఉద్భవిస్తుంది. అలాంటిదే గిరిధర్ కలం నుండి జాలువారింది. తనను తాను తక్కువ చేసుకొని వచ్చిన భావాలను ఆదిలోనే అదిమేసి నేను అసమర్థుడిని, అయోగ్యుడిని అనుకుంటారు చాలామంది. అందువల్లే విలువైన వజ్రాలలాంటి ఆలోచనలు సమాజానికి అందట్లేదు.

గిరిధర్ ఆళ్వార్ ధైర్యాంగా తన ఆలోచనలను అక్షరాలుగా చేర్చి, పేర్చి ఒక అమోఘమైన రచన చేసి సమాజానికి అందిస్తున్నాడు. ఈ రచనలో ప్రపంచంలో తల్లి గర్భంలోంచి భూమి మీద పడ్డ ప్రతీ జీవి అనుభూతులు అక్షరరూపం దాల్చాయి.

పిల్లలు తల్లి గర్భంలో గానీ, బయట గానీ అతని రచనలో ఉన్నట్లు ఊహించరు. ఇవి అసాధ్యమైన, అస్సహజమైన ఊహలు అని అనిపించవచ్చు.

అయితే, కరుణ శ్రీ జంజాల పాపయ్య శాస్త్రి గారు "ఊలు, దారాలతో ఉరిబిగించి గుండెలో నుండి సూదులు గ్రుచ్చి కూర్చి" అంటూ పూల బాధలను ఊహిస్తూ రచన చేశారు. కరిమింగిన వెలగపండు నవలలో స్త్రీ పురుషుడుగాను, పురుషుడు స్త్రీ గా మారితే వారి భావాలు ఎట్లా ఉంటాయి అనే అస్సహజ రచన చేశారు కవి. ఇంక విష్ణు శర్మ ఇంగ్లీష్ చదువులో విశ్వనాథ సత్యనారాయణ గారి కల లోంచి తిక్కన, విష్ణుశర్మ బయటకు వస్తారు. తిక్కన తిరిగి కలలోకి వెళ్ళిపోతే విష్ణుశర్మ మాత్రం భూమి మీదే ఉండి పోతారు. ఆయనతో విశ్వనాథ గారు ఏ విధంగా సంభాషించారు అనే అస్సహజమైన భావనను రచయిత సహజమనిపించారు. అదే విధంగా త్రిపురనేని గోపిచంద్ గారైతే తన స్వగతాలు కావ్యంలో చెప్పులు దగ్గరనుండి మనం చూసే ప్రతీ వస్తువూ ఎట్లా ఆలోచిస్తాయి అనే నిజం కాని విషయాలను నిజం అనిపించేట్లు వ్రాశారు.

మరో విషయం ప్రపంచలో ఏ మనిషైనా దేవుని గురించి చెప్పేటప్పుడు అనుభవాన్ని జోడించి అందమైన కల్పన చేస్తాడు. అది ఎంతో ప్రత్యక్ష సాక్షాత్కార అనుభూతిని కల్గిస్తుంది.

# ముందు మాట

చిత్రకళలో ఆధునిక చిత్రకారులు ఐజమ్స్ ప్రవేశ పెట్టారు. నిజం కానీ దాన్ని సర్రియలిజం, ప్రతీకాత్మకం - సింబాలిజం, క్యూబిజం, రూపరహితం – ఆబ్ స్ట్రాక్ట్, సహజత్వం - రియలిజం, ఇతర ప్రభావాలతో ఇంప్రెషనిజం. ఈ విధంగా చిత్రకారులు, శిల్పులు, రచయితలు విశృంఖలంగా ఆలోచిస్తూ రచనలు చేస్తున్నారు.

అలాంటిదే ఈ రచయిత చేసిన ప్రయోగం, చిన్నపిల్లలలో తన మనస్సును చొప్పించి ఈ రచన చేశాడు. పాఠక మహాశయులు ఈ ప్రయోగాన్ని అవగాహన చేసుకొని ఆశీర్వదించండి. రచయిత గిరిధర్ ఆళ్వార్ మరో అడుగు ముందుకు వేసేందుకు ప్రోత్సహించండి.

శ్రీ సింగంపల్లి సత్యనారాయణ

ప్రముఖ చిత్రకారులు, చిత్రకళావధాని - తిరుపతి

01/12/2019

# నా మాట

బాల్యం, మరపురాని మరచిపోలేని ఒక తీయని జ్ఞాపకం. మరలా ఒక అవకాశం దొరికితే ప్రతి ఒక్కరూ అనుభవించాలి అనుకునే దశ.

ఎన్నో అనుభూతులను నిక్షిప్తం చేసుకున్న బాల్యదశ అందరికీ అన్నీ ఇవ్వదు. ఇప్పటి రోజుల్లోని పిల్లల జీవితాలను ఒక్కసారి పోల్చిచూస్తే మనం పొందినది వారు పొందలేనిది అని అనేక తేడాలు కనిపిస్తాయి. మనం చేతులతో తాకి అనుభవించిన ఆనందాలు ఇప్పటి పిల్లలకు టీవీలలోనో, పుస్తకాలలోనో కనపడుతున్నాయి.

ఎన్నో ఆశలను, ఆశయాలను జత చేయాల్సిన బాల్యదశ ఇప్పటి పిల్లలలో కొందరికి ఒక చేదు జ్ఞాపకంగా మారుతోంది అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదని చెప్పడంలో నాకు ఏ తప్పూ కనబడడం లేదు.

ఆనందంగా అమ్మానాన్నల ఒడిలో పెరగాల్సిన పిల్లలు ఒంటరిగా, అనాథలలా వీధులలో కనబడుతున్నారు. అందరూ ఉన్న మరి కొందరు ఎవరూ లేని ఏకాకిగా ప్రవర్తిస్తున్నారు. ఒంటరిగానే బ్రతకాలనుకుంటున్నారు.

మానవీయ విలువల మధ్య, ఆప్యాయతానురాగాల మధ్య, ఆనందంగా ఆహ్లాదంగా సాగాల్సిన పిల్లల జీవితాలు మోడుబారి మొగ్గలోనే వాడిపోతున్నాయి.

మరి ముందుకు ఇప్పటికీ ఉన్న తేడా ఏమిటి...? అని చూసిన నాకు కొన్ని అనుభవాలు జ్ఞప్తికి వచ్చాయి. మరి కొన్ని సంఘటనలు కళ్లముందు కనబడ్డాయి.

ఈ నా భావాలను అందరితో పంచుకుంటూ, మన బాల్యాన్ని పునరావృతి చేసుకోవాలని, ఇప్పటి పిల్లలు కోల్పోతున్న ఆనందాలు ఏంటో పిల్లలకు మాత్రమే కాక వారి తల్లితండ్రులకు కూడా తెలియచెప్పాలని ఈ వచన కవితలను నాకున్న భాషా పరిమితిలో చేర్చి కూర్చాను. ఈ నా వల్లికలు మీ బాల్యాన్ని ఒకసారి మననం చేసుకోవడంలో దోహదపడగలవని ఆశిస్తూ మీ ముందుంచుతున్నాను.

అమ్మ గర్భంలోని శిశువు పొందే అనుభూతుల నుండి, మధుర మనోహర బాల్య దశ నుండి, మారిన పిల్లల మనోభావాల నుండి, ప్రవర్తనల

# నా మాట

నుండి, పెరిగి పెద్దయిన పిల్లల పరివర్తన దాకా ఈ వచన కవితా ప్రయాణం సాగుతుంది. ఈ ప్రయాణంలో నా మనసులోని మాట మీతో ఇలా.

మీ

గిరిధర్ ఆళ్వార్

**You’ve Just Finished your Free Sample**

**Enjoyed the preview?**

**Buy: https://store.prowesspub.com**